# సత్యవాక్కు

క్రైస్తవ మాస పత్రిక

## మీకొక సదవకాశము !

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 20 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం !!

రాజన్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

P.O. Box 80, KAKINADA, A.P 533 001.

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి **11** | జనవరి **1991** | సంచిక **6**


## సంపాదకీయము

### మన గుర్తింపును కాపాడుకొనుట

### (Keeping Our Identity)

రైల్వే స్టేషనులో ప్రయాణికులను మనం చూస్తే వారెవరో మనకు తెలియదు. ఆ జనసమూహంలో మనం గుర్తుపట్టగలిగిన వారెవరైనా యుంటేనేతప్ప వారందరు అనామికులు. మనకు తెలిస్తే మట్టుకు వారు గుర్తింపు పొందుతారు, ప్రముఖ్యులవుతారు. ఒకనికున్న గుర్తులు చాల అవుసరం. నిత్యావసర వస్తువులు కొనడానికి రేషన్ కార్డు అవుసరం. వోటుహక్కు వినియోగించుకొనడానికి, బేంకులో సొమ్ము దాచుకోడానికి, విదేశాలకు ప్రయాణించడానికి ఒకనికి గుర్తింపు అవసరం. ఇవన్నీ నీవు నీవేనని నిరూపించుకోడానికి అవుసరం.

"గొప్ప ఐశ్వర్యము కంటె మంచి పేరును, వెండి బంగారముల కంటె దయయు కోరదగినవని" అందుకే జ్ఞానియైన సొలొమోను

చెప్పాడు (సామె 22 : 1). మరల, "సుగంధ తైలముకంటె మంచి పేరు మేలని" అతడు చెప్పాడు (ప్రసంగి 7 : 1).

మనకు భౌతిక గుర్తింపు అవసరమైతే ఆత్మీయ గుర్తింపు సంగతి యేమిటి ! మనం దేవుని చిత్తాన్ని ఎరిగి దానికి లోబడుట చాల అవసరం. దేవుని ఆజ్ఞలను శిరసావహించి సువార్తకు లోబడిన వానిని ప్రభువు తన సంఘముతో చేర్చుతాడు (అపో. కా. 2 : 47). అట్టి వాడు క్రైస్తవుడని, క్రీస్తు సంఘసభ్యుడని గుర్తింపు పొందుతాడు.

ప్రభువు సంఘానికి అనేక రూపురేఖలు గలవు. క్రీస్తు దాన్ని నిర్మించాడు, దానికి పునాది ఆయనే (1 కొరింథీ 3:11). అది యెరూష లేములో క్రీ॥శ 33వ సంవత్సరంలో ఆరంభమయ్యింది, దానిని తన దిగా చేసికొనడానికి యేసు తన రక్తాన్ని చిందించాడు (అపో. కా. 20 : 28), దానికి శిరస్సు ఆయనే (కొలస్స 1 : 18). దాని రక్షకుడు కూడ ఆయనే (ఎఫెసీ 5 : 23). అది క్రీస్తు నామాన్ని ధరించును, దాని సభ్యులు క్రైస్తవులు, అది దైవారాధన నిమిత్తము ప్రతి ఆది వారమున కూడుకొనును.

ప్రభువు సంఘములో యుండి నమ్మకముగా ఆయనకు సేవ చేయువారు, వారి బాధ్యతలను బాగుగా ఎరిగియుందురు. ప్రభువు ప్రజలని వారు గుర్తింపు పొందుదురు. సంఘము క్రీస్తుకు చెందునో లేదో వారెరుగుదురు. ఒకడు నిజక్రైస్తవుడో కాదో వారెరుగుదురు. తద్వారా అబద్ధబోధలను, బోధకులను వారు ప్రతిఘటింతురు.

క్రీస్తు సంఘ సభ్యులమని గుర్తింపుకలిగి, మనం దేవుని వాక్యాన్ని చదువుచు, ఆయన చిత్తాన్ని తెలిసికొంటూ మరణపర్యంతము ఆయనకు నమ్మకముగా యుండాలి. వ్యక్తిగత ధ్యానంలోను, ఆరాధనలోను దేవుని వాక్యాన్ని చదవాలి, వినాలి, నేర్చుకోవాలి.

దేవునిగూర్చి, క్రీస్తునుగూర్చి, పరిశుద్ధాత్మని గూర్చి, ఆయన సంఘాన్నిగూర్చి, రక్షణనుగూర్చి మొదలైన ప్రాథమిక సత్యాలను తెలిసికోవాలి. వీటిని మరచిననాడు మన గుర్తింపును కోల్పోయే ప్రమాదమున్నది.

దేవుని చిత్తాన్ని వినడానికి ఎన్నడు విసుగకూడదు. మనం క్రైస్తవులము మాత్రమే యని, క్రీస్తుకు చెందిన సంఘసభ్యులమని మనం ఎన్నడు మరువరాదు. మనం వీటిని మరచి, ఉదాసీనతవహించి, ఇరుగుపొరుగునున్న వారిలో (మతశాఖలలో) రాజీ కుదుర్చుకొనిన యెడల మనకున్న దంతయు కోల్పోవుదుము, మన గుర్తింపును కోల్పోవుదుము.

అట్లుగాక ప్రభువు పనిలో నమ్మకముగా యుండి విశ్వాసములో నిలకడగా యుంటూ క్రొత్తనిబంధన సత్యముకై పోరాడుదము. మన గుర్తింపును కొనసాగించుదము.

—o—

## సత్యారాధన

## (True Worship)

దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను (యోహాను 4:24). ఆత్మ అనగా ప్రభువు (2 కొరింథీ 3:17) సత్యము అనగా క్రీస్తు (యోహాను 14:6), మరియు ఆయన వాక్యము (యోహా 17 : 17). కావున ప్రభువైన యేసుక్రీస్తు వారు బోధించు రీతిగా ఆరాధించడము ఆత్మతోను సత్యముతోను ఆరాధించినట్లవుతుంది.

యేసుక్రీస్తు వారు ఆరోహణము కాకముందు శిష్యులకు ఒక

గొప్ప ఆజ్ఞ ఇచ్చినారు. అది "మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారిని బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి 28 : 19, 20). సువార్త ప్రకటించి బాప్తిస్మము ఇచ్చినంత మాత్రమునసే అపొస్తలుల పని పూర్తికాదు గాని, యేసుక్రీస్తు బోధించిన వన్నియు గైకొనవలెనని వారికి బోధించవలెను. పెంతెకొస్తను పండుగ దినమున, పేతురు వాక్యము విన్నవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినము ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. వీరు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి (అపొ. 2 : 41-42). ఇక్కడ బాప్తిస్మము పొందినవారికి యేసుక్రీస్తు బోధించిన వన్నియు అపొస్తలులు బోధించుటలో ఎడతెగక యుండిరను వాస్తవమును గ్రహించవచ్చును.

"అపొస్తలుల బోధ" అనగా వారి సొంత బోధ కాదు. "నేను చేయు బోధ నాదికాదు; నన్ను పంపినవానిదే" (యోహాను 7 : 16) అని యేసుక్రీస్తువారు చెప్పినారు. అదేవిధముగా అపొస్తలుల బోధ వారి బోధకాదు కాని వారిని పంపిన యేసుక్రీస్తు బోధయైయున్నది. ఈ బోధ అపొస్తలులు బోధించినందున అపొస్తలుల బోధయని పిలువబడినది. అపొస్తలుల బోధ వారికి దేవునిచేత బయలుపరచబడినది (గలతీ 1 : 11). దేవుడు యేసుక్రీస్తునకు అనుగ్రహించిన మాటలు యేసుక్రీస్తు అపొస్తలులకు అనుగ్రహించెను (యోహాను 17 : 7) కావున ఆదిమ క్రైస్తవులు అపొస్తలుల బోధయందు ఎడతెగక యుండిరి.

యేసుక్రీస్తువారు నేను వెళ్ళి ఆదరణకర్తను మీ యొద్దకు పంపుదునని వాగ్దానము చేసినారు. కావున పరిశుద్ధాత్మ అపొస్తలుల

మీ దికి వచ్చినప్పుడు క్రింది విషయములను బోధించునని యేసు చెప్పెను.

(1) యేసుక్రీస్తు బోధించిన సంగతు లన్నింటిని శిష్యులకు జ్ఞాపకము చేయును (యోహాను 14 : 26).

(2) అన్ని విషయములు బోధించును (యోహాను 14 : 26).

(3) యేసునుగూర్చి సాక్ష్యమిచ్చును (యోహాను 15:26).

(4) సర్వసత్యములోనికి నడిపించును (యోహాను 16:13).

పెంతెకోస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి దిగివచ్చినప్పుడు ఆయన వారిని సర్వసత్యములోనికి నడిపించి వారిని క్రీస్తు పునరుత్థానము గురించి సాక్షులనుగా చేసెను. ఈ రీతిగా పరిశుద్ధాత్మచే నడిపించబడిన అపొస్తలులు క్రింది విధముగా ఆరాధించినట్లు చూడగలము.

(1) పాడుట (2) ప్రార్థించుట (3) బోధించుట (4) ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట (5) చందా ఇచ్చుట.

(1) పాడుట:- అపొస్తలుడైన పౌలు కొలస్సయిలో ఉన్న పరిశుద్ధులకు ఇలా వ్రాసినారు: "సంగీతములతోను కీర్తనలతోను, ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి జెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనీయుడి" (కొలస్స 3:16). క్రైస్తవు లందరు దేవుని స్తుతించాలి. ఈ స్తుతి కీర్తనలతోను ఆత్మసంబంధమైన పాటలతోను కూడి ఉండాలి. పాడుట అనునది హృదయపూర్వకముగాను అర్థవంతంగాను పాడాలి. "ఆత్మతో పాడుదును మనస్సుతోను పాడుదును" (1 కొరింథీ 14 : 15) అని పౌలు చెప్పుచున్నాడు. కావున పాట పాడునప్పుడు పాటలోని ప్రతి పదమును అర్థవంతంగా ఉచ్చరించాలి. రాగంకన్న భావం ముఖ్యం.

క్రొత్తనిబంధనలో అనేక చోట్ల పాడినట్లు చూడగలము కాని, ఎక్కడకూడా వాయిద్యములు ఉపయోగించినట్లు కాని ఉపయోగించ వచ్చునని గాని చెప్పినట్లు కనుగొనలేము. ఎలా పాడాలో వాక్యములో నిర్దేశించి చెప్పబడినది. దేవుడు నోవహును ఓడ చేసికొనుమని చెప్పినాడు. చితిసారకపు మ్రానుతో దానిని చేయవలె నని నిర్దేశించి చెప్పినాడు. నోవహు అలా చేయక ఇతర మ్రానును ఉపయోగించినయెడల అతడు దేవుని ఆజ్ఞ మీరినట్లవుతుంది. దేవుడు నోవహుతో ఇతర మ్రానును ఉపయోగించకూడదని చెప్పలేదు కాని "చితిసారకపు మ్రాను" అని ప్రత్యేకంగా నిర్దేశించి చెప్పడముతో ఇతర మ్రానులను నిరాకరించినాడు. అదే విధముగా క్రైస్తవులుకూడా దేవుని ఎలా కీర్తించాలో నిర్దేశించి చెప్పినాడు. పాడునప్పుడు వాయిద్యములు వాయించకూడదు అని దేవుడు ఆజ్ఞాపించలేదు కాని పాడాలి అని నిర్దేశించి చెప్పినందున ఇతర పద్ధతులతో పాడడము వాద్య సంగీతం వాడడము దేవుడు నిరాకరించినాడు అని చెప్పుటకు ఏ సందేహము లేదు.

(2) ప్రార్థించుట :- క్రైస్తవులు ఆరాధనకు కూడి వచ్చునప్పుడు తప్పక ప్రార్థించాలి. మన ప్రభువే ప్రార్థన జీవితానికొక గొప్ప మాదిరి. మనము విసుగక నిత్యము ప్రార్థించాలి (లూకా 18:1). ఎడతెగక అందరి కొరకు ప్రార్థించాలి. సంఘ క్షేమాభివృద్ధికొరకు ప్రార్థనలో ఎక్కువ సమయం గడపాలి.

(3) బోధించుట:- వాక్యము బోధించుట అనునది కూడా ఆరాధనలో ఒక ముఖ్యభాగము బోధించుటవలన ఒకనికొకరు హెచ్చరించుకొనగలము. బోధించువాడు దేవుని వాక్యమును బోధించవలయును. ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్లు బోధించవలెను (1 పేతురు 4:11). కావున వాక్యము బోధించునప్పుడు స్వంత అనుభవము కాక వాక్యమునకు ప్రాధాన్యత ఇవ్వాలి.

(4) ప్రభురాత్రి భోజనము:-క్రైస్తవులు ప్రతిఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరించాలి (అపొ.కా. 20:7). రొట్టెను క్రీస్తు శరీరమునకు గుర్తుగాను, ద్రాక్షారసమును ఆయన పవిత్ర రక్తమునకు గుర్తుగాను సేవించాలి. దీనిని ఆయన వచ్చు పర్యంతము చేయాలి (1 కొరింథీ 11:23-29). ప్రభురాత్రి భోజనము ఆరాధనలో ఒక భాగము. ప్రతి ఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరించనివారు క్రీస్తుసంఘము కానేరరు.

(5) చందా ఇచ్చుట:-పౌలు కొరింథీయులకు ఇలా వ్రాసాడు: "ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడు తాను వర్ధిల్లినకొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువచేయవలెను (1 కొరింథీ 16:2). దశమ భాగము ఇవ్వాలి అని మత శాఖలవారు చెబుతారు కాని అది కేవలం పాతనిబంధనక్రింద ఉన్నవారికి వర్తించుచుండెను. ఇప్పుడు క్రైస్తవులు క్రొత్తనిబంధనక్రింద ఉన్నారు. కావున వీరు వర్ధిల్లిన కొలది అనగా దశమ భాగముకంటే ఎక్కువకూడా ఇవ్వవచ్చును.

స్నేహితుడా! నీవు దేవుని సత్య ఆరాధన చేయుచున్నావా! లేనిచో ఈ సత్యవాక్యములు నీకు తోడ్పడుతాయని ఆశిస్తున్నాను.

—వి.జె. బెన్‌సన్, హైదరాబాద్.

---

## సవరణ

1990 డిశంబరు సత్యవాక్యలో 17 నుండి 20వ పేజీవరకు "దేవునికి అనుకూలమగు సజీవయాగము" అను వ్యాసమును వ్రాసిన వారు Bro. A. జ్ఞానప్రకాశం, కృష్ణసముద్రం, చిత్తూరు జిల్లా. అయితే పొరబాటున జాషువా గూటం, కాకినాడ అని పడినది. ఈ పొరబాటుకు అమితంగా చింతిస్తున్నాం.

— ఎడిటర్.

## క్రైస్తవుడను....(హెబ్రీ 12:28-29)

దుస్థితి :- లోకములో నేనొక ఏకాకిని దేశదిమ్మరిని
సత్యమునకు చెవియొగ్గని అబద్ధికుడను
సకల దుర్నీతికి బానిసనై చెడిపోతిని
జీవించుదుననే ఆశ లేశమైన లేనివాడిని
చావునకై పట్టబడిన పాప కర్ముడను!

జాగృతి :- చిరాయువుండి రమ్మంది సువార్త స్వరం
మారుమనస్సు పొందమంది సత్యవాక్యం
బాప్తిస్మము పొందాలన్నది దైవ నియమం
తిరిగి జన్మించమన్నది క్రీస్తు మృతి పునరుత్థానం
నూతన జీవమిచ్చింది దైవ కృప మాత్రం!

అనుభూతి :- క్రీస్తులో నా ప్రతి పాపం క్షమించబడింది
క్రీస్తునందలి విశ్వాసమే నన్ను స్వస్థపరచింది
క్రీస్తు సంఘంలో సభ్యత్వం నాకు లభించింది
క్రీస్తులో నా యాకలి దాహం తీరబడుతుంది
క్రీస్తు యేసులోనే నిజశాంతి నాకు దొరికింది!

ఆత్మీయ స్థితి :- నేనిక దాసుడను కాను క్రీస్తు వారసుడను
ఆయన రాజ్య సువార్తకు పరిచారకుడను
ఆయన భక్తులతో సహా ఆరాధికుడను
ఆయన అడుగు జాడల్లో నడిచే శిష్యుడను
ఆయన తెచ్చు జీతముకై నిరీక్షించే క్రైస్తవుడను!

—యస్. జె. మేడిది, కొణితివాడ

# బైబిలు క్విజ్

[ గత సంచికలోని ప్రశ్నలకు జవాబులు ]

## I ఎవరు చెప్పారు

1. క్రీస్తు (మత్తయి 7 : 13-14)
2. యోహాను (1 యోహాను 2 : 4-5).
3. యాకోబు (యాకోబు 3 : 1).
4. పేతురు (1 పేతురు 2 : 24).
5. అపొస్తలుడైన పౌలు (1 కొరింథి 10 : 17-18).

## II రిఫరెన్సులు

1. కొలస్సయులకు 1 : 13.
2. ప్రకటన 3 : 20.
3. ఎఫెసీయులకు 5 : 15-16.
4. యోహాను సువార్త 16 : 33.
5. I పేతురు 4 : 8).

## III సరయిన జవాబులు గుర్తించుము

1. రక్షకుడు 2. శనివారము 3. గ్రీకు 4. క్రీ॥శ 33వ సం॥
5. రొట్టె

## IV నిర్వచింపుము

1. ఆజ్ఞాతిక్రమము ( I యోహాను 3 : 4).
2. పునరుత్థానము లేదని, దేవదూత అయినను, ఆత్మయైనను లేదని చెప్పువారు (అపొ. కా. 23 : 8).
3. క్రీస్తు రక్తమునకు సాదృశ్యముగా ప్రభురాత్రి భోజనంలో ఉపయోగించేది ( I కొరింథీ 11 : 25).
4. క్రీస్తు వంటివాడు 5. సంఘము

V సంఘమును గూర్చిన ప్రశ్నలు.

1. దేవునిచే (ఎఫెసీ 1 : 3-6).

2. ఎవనివలనను రక్షణలేదు (అపో. కా. 4 : 12).

3. అపొస్తులుల కార్యములు 2వ అధ్యాయము

4. క్రీస్తు తప్ప వేరొక రక్షకుడు లేడు, బైబిలు తప్ప వేరొక ప్రమాణము లేదు. మత సంబంధమైన అభిప్రాయములు, తలంపులు నిష్ప్రయోజనములు, ఉన్నదంతయు బైబిలు మాత్రమే (యోహా 5 : 39; II తిమోతి 2 : 15).

5. 1) సార్వజనికము (Universal)
2) స్థానికము (Local)

VI జవాబు చెప్పవలసిన మరికొన్ని ప్రశ్నలు.

1. జీవించలేదు

2. ఇవ్వకూడదు ఎందుచేతననగా వాక్యం విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనువారై యుండవలెను.

3. 1) పితరుల యుగము 2) యూదుల యుగము
3) క్రైస్తవ యుగము

4. మౌనముగా ఉండవలెను ( I కొరింథీ 14 : 39).

5. 66 పా. ని. 39, క్రొ. ని. 27.

VII ఔనా ! కాదా !

1. కాదు 2. కాదు 3. అవును 4. అవును 5. కాదు.

IX ఖాళీలను పూరింపుము

1. ప్రభువా, ప్రభువా, పరలోక, పరలోక

2. ఏకమై, ఏకమై, మహిమ

3. మారుమనస్సు పొందుమాపణ నిమిత్తము, యేసు క్రీస్తు, నామమున, బాప్తిస్మము, పరిశుద్ధాత్మ

4. ఉండుసి, ఉండుసి, యుండుడి, యుండుడి, చేయుడి.

5. దేవుని, దేవుని

IX తప్పు లేక ఒప్పు

1. ఒప్పు 2. తప్పు 3. తప్పు 4. తప్పు 5. ఒప్పు

---

## నా సంఘము—క్రీస్తు

(మత్తయి 16 : 13-20)

క్రీస్తు శిష్యులు క్రీస్తును గూర్చిన ఖచ్చితమైన అభిప్రాయము కలిగియుండవలెనని! ఆయన కోరుచున్నాడు. ఆయన లోకమునకు వచ్చిన ఉద్దేశ మేమి ? పేతురును ప్రశ్నించినాడు మన ప్రభువు. "మీరైతే నేనెవడనని చెప్పుకొనుచున్నారు?" అందుకు పేతురు "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" (మత్తయి 16 : 16). అని చెప్పెను క్రీస్తు సిలువను అనుభవించుటకు పూర్వము తన సంఘమును గూర్చి శిష్యులు ఖచ్చితమైన నమ్మకము కలిగియుండవలెనని ఆయన ఆశించినాడు. "మరియు నీవు పేతురువు. యీ బండమీద నా సంఘమును కట్టుదునని యేసు చెప్పెను. మత్తయి 16 : 18. యీ వాక్యమును చాలామంది అపార్థము చేసుకొని బోధించుచున్నారు. యీ బండ - అనగా పేతురా లేక క్రీస్తునుగూర్చిన సత్యమా? గ్రీకు భాషలో పెట్రా అనగా చిన్న రాయి అని అర్థము. పెట్రాస్ అనగా బండ పెద్దరాయి. క్రీస్తే - "సజీవుడగు దేవుని కుమారుడగు క్రీస్తు" అను మూల సత్యముపై ప్రభువు తన సంఘమును నిర్మించుదునన్నాడు గాని కథోలిక్కులు నమ్ముచున్నట్లు పేతురుపై కాదని మనము గ్రహించవలెను. క్రీస్తు నా సంఘమును కట్టుదునని పలికెను. యీ మాటలు మనము సంపూర్తిగా గ్రహించి గాఢముగా నమ్మవలెను.

# సంఘము క్రీస్తుదే

మతశాఖలలోనివారు "నా సంఘము", "మన సంఘము" అని అతి సులువుగా పదములను ఉపయోగించుచున్నారు. సంఘము క్రీస్తుదే. మానవులు తాము యేర్పర్చుకొనిన సంఘమునకు నాయకులుగాను అధ్యక్షులుగా నున్నారు. యిది ఘోరమైన పొరబాటు. అందుచేతనే యిన్ని మతశాఖలు యేర్పడి యున్నవి. క్రీస్తు తన స్వంత రక్తమును యిచ్చి సంఘమును కొనుక్కొని యున్నాడు (అ. కా. 20 : 28). ఆయన సంఘము అను పదము సరియైనది. సంఘము క్రీస్తునకే చెంది యున్నది. మనము క్రీస్తు సంఘములో సరియగు భాష వాడుట నేర్చుకొనవలెను. "నేను నా సంఘమును కట్టుదునను" పదములో గొప్ప ఆత్మీయభావము, మర్మము యిమిడియున్నది. "క్రీస్తు సంఘము" మత్తయి 16 : 18, రోమా 16 : 16 అనునది సరియైన భావప్రకటన అయియున్నది.

"నేను నా సంఘమును కట్టుదును" అని క్రీస్తు యెందుకు ప్రకటన చేసియున్నాడు? 16:18. మతశాఖల తప్పు బోధలు, సిద్ధాంతముల నుండి బయటికివచ్చిన మనము క్రీస్తు సంఘమునుగూర్చి ఖచ్చితమగు నమ్మకము కలిగియున్నామా? క్రీస్తును గుర్తించినవారు, ఆయన సంఘముయొక్క గుర్తులుకూడా గమనింపవలయును.

నీవు సజీవుడైన దేవుని కుమారుడగు క్రీస్తువు అని పేతురు చేసిన గొప్ప ఒప్పుకోలులో క్రీస్తుయొక్క సర్వాధికారము బయలుపర్చబడుచున్నది. పేతురుయొక్క ఒప్పుకోలు ఒక గొప్ప బండవంటిది. యీ సత్యముపై క్రీస్తు తన సంఘమును నిర్మించుదునని పలికెను గాని పేతురుపై కాదు. క్రీస్తు యేమైయున్నాడో, ఆ సత్యముపై సంఘము కట్టబడవలసి యున్నది. యీ సత్యమునే పౌలు నొక్కి చెప్పుచున్నాడు. వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు. యీ పునాది యేసుక్రీస్తే. మానవులు తమ తప్పు సిద్ధాంతము

లతో యెవరికితోచిన పునాది వారు వేయుచున్నారు. కాని క్రీస్తే పునాదియై యున్న సంఘము కలదు. అది క్రీస్తు సంఘము" 1 కొరింథీ 3 : 11.

మనము దేవుని యింటి (సంఘము) వారమై యున్నాము. "యేసుక్రీస్తే మూలరాయి అయియుండగా, అపొస్తలులను ప్రవక్తలు వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి - ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది. ఆయనలో మీరుకూడా ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. (ఎఫెసీ 2:20-22) పేతురు 2:4-8లో పేతురు క్రీస్తు సంఘమునుగూర్చిన ప్రవచన నెరవేర్పును స్పష్టముగా తెలియబర్చుచున్నాడు యేసుక్రీస్తు ద్వారా మీరును సజీవమైన రాళ్ళవలెనుండి ఆత్మసంబంధమైన కట్టడముగా (మందిరముగా) కట్టబడుదురు.

"ఇదిగో నేను ముఖ్యముగ యేర్పర్చబడినదియునైన మూలరాతిని సీయోనులో స్థాపించియున్నాను. ఆయనయందు విశ్వసించువాడు యేమాత్రమును సిగ్గుపడడు" 1 పేతురు 2:6. పేతురు బండయై యున్నట్లయితే మరియొక మూలరాతినిగూర్చి నొక్కి చెప్పడుకదా; సంఘము క్రీస్తు సజీవుడగు దేవుని కుమారుడై యున్నాడని ఒప్పుకొనవలసియున్నది. క్రీస్తుయొక్క వ్యక్తిత్వమును గ్రహించినచో-ఆయన సంఘమును గూర్చిన నిశ్చితమైన అభిప్రాయములను మనము కలిగియుందుము. మనము యే సంఘములోనైనా సభ్యులముగ ఉండవచ్చును, అన్నిసంఘములు ఒకటే అనునది తప్పు అభిప్రాయము. నీవు క్రీస్తు నామమును ఒప్పుకొని, ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందినచో, ఆయనతోకూడ లేపబడినచో, క్రీస్తు సంఘములో నీవు సభ్యుడవై యుందువు. పేతురు తన ప్రసంగములో యేసు

క్రీస్తు పరిభువని పరితినాలుకయు ఆయనను ఒప్పుకొనవలెనని, చెప్పు చున్నాడు. అపో. కార్య 2:36; 10:35, 36. ప్రతి వారును మారు మనస్సు పొంది క్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెనని ప్రక టించుచున్నాడు. మీరు పాపక్షమాపణ పొందిన పిదప పరిశుద్ధాత్మ యను వరము పొందుదురు. "కాబట్టి అతని వాక్యము నంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు యించుమించు మూడు వేలమంది చేర్చబడిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" అ. కా. 2:41, 47. క్రీస్తునందు తన మూలముగ జన్మించిన వారందరు క్రీస్తులోనికి చేర్చబడుదురు (ఆయన సంఘములోనికి). ఈ దినములలో యింటికి ఒక సంఘము ఆరాధించుచున్నారు. మనుష్యుల పేర్లు, నాయకుల స్మారక సంఘ ములు కట్టుచున్నారు. వారెవరైనా మన పాపములకొరకు మరణించి, తిరిగి లేచియున్నారా?

క్రీస్తు తన సంఘమును కట్టుచున్నాడు. ప్రియ చదువరీ, నీవు ఆయన సంఘములో సభ్యుడవై యున్నావా? క్రీస్తే సంఘమునకు కర్తయు శిరస్సునై యున్నాడు. యే మానవుడును కాదుసుమా! ఎఫెసీ 5:23-26. నీవు క్రీస్తునందున్నావా?

—K. జీవానందము, అనకాపల్లి.

---

క్రీస్తు సంఘముల "సత్యవాణి" రేడియో కార్యక్రమ మును ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో మధ్యాహ్నం 2-15 గంటలకు రేడియో శ్రీలంక ద్వారా వినండి!

ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరు నామాకు వ్రాయండి.

Director
Bible Correspondence Course
Post Box 80, KAKINADA-533 001.

# కాకినాడ బిల్డింగు విరాళముల జాబితా

1990 డిశంబరు 10వ తేదీనాడు ఈ నూతన భవనం తెరువ బడినను, సంపూర్తి చేయవలసిన పని చాల యున్నది. ఈ పని నిమిత్తమై ఇంకను చాల ద్రవ్యమవుసరం. గత నెల రోజుల్లోను ఈ దిగువ నుదహరించిన సోదర సోదరీలు, సంఘములు తమ అమూల్యమైన విరాళము నిచ్చిరి. వారందరికీ మా హృదయ పూర్వక వందనములు:

| | |
|---|---|
| Mrs. తులసి బాలసుందరం & ఇంద్రాణి క్రీస్తు సంఘం, నెల్లూరు | 300-00 |
| P. సంజీవరావ్, న్యాయంపల్లి | 100-00 |
| P. పాలు, తోగూడెం, ఖమ్మం | 15-00 |
| K. అబ్రహాం, వానపల్లి | 15-00 |
| S. M. గోపాలకృష్ణ, సిద్ధఘట్ట, కర్నాటక | 25-00 |
| Mr. & Mrs. S. మాధనరావ్, విశాఖపట్నం | 116-00 |
| దొగ్గా సామేృలు, తొత్తరమూడి | 500-00 |
| పసర్ల జానికమ్మ, మూలపాలెం | 25-00 |
| 'సామాడి వెంకటరావు, తొత్తరమూడి | 25-00 |
| కనుజు కాసులమ్మ, తొత్తరమూడి | 10-00 |
| B. P. రాజు, తాతపూడి | 50-00 |
| P. చంద్రశేఖర్ NSC - FARM, కర్నూలుజిల్లా | 50-00 |
| I. నారాయణరావ్, కోరుమిల్లి | 50-00 |
| M. రాజారావ్, రాజాం, శ్రీకాకుళం జిల్లా | 216-00 |
| B. సుందరరావ్, కల్లూరు, ఖమ్మం జిల్లా | 20-00 |
| స్వామిదాస్ రాజగౌడ్, బిత్తాపూర్, నిజామాబాద్ | 250-00 |
| B. దేవదానం, మద్రాసు-12 | 100-00 |
| జబల్‌పూర్ క్రీస్తుసంఘం, Bro. N. దానయ్యగారి ద్వారా, మధ్యప్రదేశ్ | 1200-00 |

| | |
|---|---|
| Mrs. సిల్వియ సమర్పణరావ్, మద్రాసు | 100-00 |
| Mrs. Ramson (బెయిలీగారి ద్వారా) | 50-00 |
| D. సాల్మన్‌రాజు, క్రాంతినగర్, విశాఖపట్నం | 10-00 |
| G. సూర్యప్రకాశరావు, ములపర్రు క్రీస్తు సంఘం, పెదగరువు | 25-00 |
| కందరవల్లి క్రీస్తుసంఘం N మోజెస్ గారి ద్వారా | 20-00 |
| N. మోజెస్, కరుగోరుమిల్లి, ప॥ గో॥ జిల్లా | 300-00 |
| P. సామ్యేలు, క్రీస్తు సంఘం, ఆచంట | 200-00 |
| D. సింహాద్రి, కొండుకుదురు | 25-00 |
| నామాడి చిన్నయ్య, తొత్తరమూడి | 10-00 |
| N. చిట్టిమోజెస్, క్రీస్తుసంఘం, తాడేపల్లిగూడెం | 30-00 |
| B. ఆనందరావ్, తాడేపల్లిగూడెం | 20-00 |
| B. J. బాబూరావు, తాడేపల్లిగూడెం | 20-00 |
| A. దేవమణి, గిలుగువారి పాలెం, రేపల్లె | 100-00 |
| A. కుప్పేశ్వరరావు, సీతమ్మపేట | 10-00 |
| K. తామస్, మోతుగూడెం | 20-00 |
| V. నతానియేలు, పెనుమంచిలి | 20-00 |
| Ch. కొండమ్మ, మద్రాసు | 50-00 |
| T. మరియమ్మ, ఓబన్నపేట, కడపజిల్లా | 200-00 |
| తాడేపల్లి ఇమ్మానుయేలు, విజయవాడ | 100-00 |
| O. రోజ్ విక్టోరియా, బొబ్బిలి | 200-00 |
| M. S. గ్రేస్ దయామణి, కొత్తకోట మహబూబ్‌నగర్ జిల్లా | 100-00 |
| మందా రామారావు, రాయనపూడి | 50-00 |
| V. గురయ్య, కోర్బ, బిలాస్‌పూర్, M.P. | 50-00 |
| N. విలియం జేమ్స్, మచిలీపట్నం | 10-00 |

| | |
|---|---|
| కొత్త-గడ్డ సామ్యేలు, ఏలూరు | 10.00 |
| B. I. పురుషోత్తం, హైదరాబాద్ | 25.00 |
| K. రామచంద్రి, నెల్లూరు | 10.00 |
| ఇసుకపట్ల ఇజ్రాయేల్, కాకినాడ | సీలింగ్ ఫేన్ |
| K. వెంకన్న, రాంపూర్, వరంగల్ | 60.00 |
| T. నవనీతమ్మ, మైదుకూరు, కడప | 20.00 |
| రాజన్ ప్రెస్, కాకినాడ | 100.00 |

---

## కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్
## బైబిలు సెమినార్

ఈ సంవత్సరం బైబిలు సెమినార్ అత్యంత జయకరముగా జరిగినది. ప్రభువు నామము అత్యంత ఉన్నతముగా ఘనపరచబడినది.

డిశంబరు 10వ తేదీనాడు ఉదయం 10-30 గంటలకు సోదరులు జె. సి. బెయిలీగారు ప్రార్థన చేసి సత్యవాణి నూతన భవనాన్ని తెర చారు. అటు తరువాత సోదరులు స్పెరి కోతమ్‌గారు నూతన భవ నాన్ని ప్రభువుకు ప్రతిష్టించారు. ఈ భవన సముదాయం జె.సి. బెయిలీ గారు ఇండియాలో అనేక శ్రమలకోర్చి చేసిన సువార్త సేవకు కూడ ప్రతిష్టింపబడినది. సోదరులు జె. బి. టోప్రటర్‌గారు మొదటి అంతస్థుపై నున్న బెయిలీ హాలును తెరవగా సెమినార్‌కు వచ్చిన సోదర సోద రీలు, మిత్రులు దేవుని స్తుతించారు, కొనియాడారు.

ఈ భవనాన్ని నిర్మించడంలో సహాయ సహకారులు అందించిన వారందరిని సోదరులు టోప్రటరుగారు, బెయిలీగారు, స్పెరి కోతమ్‌గారు అభినందించారు. అట్టి వారందరికీ సభా ముఖంగా జాషువా కూటం గారు మహోన్నత కృతజ్ఞత తెలిపారు. అయితే సెమినార్ మొదటి

రోజుననే ఇంచుమించు వెయ్యి మంది హాజరై సందున హాలు చిన్నదై పోయింది. మొదటి రోజుననే అంత పెద్దహాలును చిన్నదిగా చేసి నందుకు వచ్చిన వారందరినీ జాషువాగారు అభినందించారు. అయితే బిల్డింగ్ నిర్మాణము ఇంకా పూర్తి కాలేదు. పై హాలుకు గోడలుగాని, కిటికీలుగాని గుమ్మములు వగయిరా లేవు. నిర్మాణ కార్యక్రమం ఇంకా చాల వున్నది గనుక సహోదరుల సహాయ సహకారాలు అవసరమని తెలియజేయబడింది.

ఈ బైబిలు సెమినార్‌లో ముఖ్య ప్రసంగీకులు శ్రీ కోలెమ్ గారు చక్కటి వాక్యోపదేశం చేశారు. ఆయనతో పాటు జె. సి. బెయిల్, బిల్ పేక్స్టన్, మైక్ బోల్టన్, జిమ్ట్రోటరుగార్లు కూడ వాక్యాన్ని అందించారు. బిల్ పేక్స్టన్‌గారు తన విశిష్టశైలిలో చక్కటి పాఠములను దైవ గ్రంథంనుండి అందించారు. అందరు ఆత్మీయంగా మేలు పొందారు. డిశంబరు 10 నుండి 16 వరకు జరిగిన ఈ సెమినార్‌లో సువార్త వాక్యము విని విశ్వసించి 175 మంది బాప్తిస్మము పొందారు. నూతన భవనం వెనుక ఆవరణలో నిర్మించబడిన బాప్తిస్మపు నీటితొట్టె చాల ప్రయోజనకారి అయ్యింది.

ఈ సంవత్సరం కూడ బైబిలు సెమినార్‌కు పలు రాష్ట్రాలనుండి పలు భాషలు మాట్లాడు సోదర సోదరీలు హాజరయ్యారు. పంజాబు, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటకల నుండి వచ్చిన సోదరులు తెలుగు సోదర సోదరీలతో చక్కటి సహవాసంలో ఆ వారం రోజులు గడిపారు. చివరి రోజు వరకు వారు కాకినాడలో యుండి, మరల వచ్చే సంవత్సరం తప్పక వస్తామని మరీమరీ చెబుతూ వెళ్ళారు. ఈ సెమినార్‌కు ఇంచుమించు మూడు వేలమంది హాజరయ్యారని అంచనా.

సెమినార్‌కు పలు ప్రాంతముల నుండి వచ్చిన వారికి సత్యవాణి నూతన భవనంలోను, గాంధీ పార్కువద్ద నున్న క్షత్రియ పరిషత్ హాలులోను వసతి కల్పించబడింది. వచ్చిన వారందరికీ అనుదినం వేడి వేడి ఆహారాన్ని ఉచితంగా స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ వారు వడ్డించేవారు. వివిధ ప్రాంతములనుండి వచ్చిన సోదర సోదరీలు క్రొత్త అనుభూతితో, క్రొత్త ఆనందంతో, క్రొత్త స్నేహాలతో తమతమ యిండ్లకు వెళ్లుట జరిగింది.

పై బిలు సెమినార్‌ను సక్రమంగా, సమగ్రంగా నిర్వహించుటలో స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ డైరక్టర్ నెహెమ్యా గూటంగారు చాల కృషి సల్పారు. మరియు సోదరులు B. విజయకుమార్, D. చిరంజీవి గార్లు నిర్విరామకృషి చేసారు. భోజనాలు సకాలంలో అందించబడే టట్లు సోదరులు D. పద్మనాభంగారు చాల కృషి చేసారు. వీరందరు అభినందనీయులే. మరియు వచ్చిన వేలాది ప్రజలకు చక్కటి క్రమ శిక్షణతో స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ విద్యార్థులు భోజనాలు వడ్డించి సహోదరుల ప్రశంసల లందుకొన్నారు.

డిశంబరు 16వ తేదీ ఆదివారం నుండి రామారావుపేటలోని క్రీస్తుసంఘ ఆరాధన (కూటములు వగయిరా) నూతన భవనంలోనికి మార్చబడినవి. నూతన సంవత్సరంలో ఈ స్థానిక సంఘముద్వారా జరిగే కార్యక్రమములను దేవుడు బహుగా ఆశీర్వదించునట్లు ప్రార్థించుదాం. స్కూల్ ఆఫ్ ప్రీచింగ్‌ను దేవుడు ఇంకా ఆశీర్వదించాలని, దానిద్వారా ఆంధ్రలో బలమైన సువార్తికులు తయారు చేయబడాలనీ కాంక్షిద్దాం, ప్రార్థించుదాం.

—మేనేజింగ్ ఎడిటర్.

# యేసునొద్దకు వచ్చిన ప్రజలు

## ( People Who Came To Jesus )

అనేకులు యేసునొద్దకు ఎందుకు వచ్చిరి ? యేసునొద్దకు వచ్చి ఆయనను వెంబడించినవారు వేరువేరు పరిస్థితులలో నివసించువారు. ఇందు ఒకరికొకరు సంబంధము లేనివారున్నారు. కొందరు పేదలు, ధనవంతులు, విద్యావంతులు మరియు విద్యావిహీనులు, రోగులు మరియు పురుషులు మరియు స్త్రీలు ఉన్నారు. వీరందరినీ ఒక సమూహముగా ఎవరూ చేయలేదు, కాని అందరికీ వివిధములైన మార్గములలో యేసు సహాయము చేసెను.

యేసు ఆయన యొద్దకు ప్రజలను చేర్చుకొనగలిగిన యోగ్యత బాల్యమునందే ఆయనకుండెను. ఆయన పండ్రెండేండ్లవాడై యున్నప్పుడు దేవాలయములో మాటలను ఆలకించుచు ప్రశ్నలడుగుచుండెను (లూకా 2 : 41-46). బాల్యములో యేసు జ్ఞానమందును వయస్సునందును మనుష్యుల దయయందును దేవుని దయయందును వర్ధిల్లుచుండెను (లూకా 2 : 52). వేరువేరు స్వభావములు కలిగి ఆయన యొద్దకు వచ్చిన ప్రజలను ఐక్యముచేయగల శక్తి ఆయనకుండెను.

యేసునొద్దకు వచ్చిన ఒక గుంపు చిన్నపిల్లలు యేసు వారితో కొంత సమయము గడిపెను. కొందరు చిన్నపిల్లలను ఆయన యొద్దకు తీసికొని వచ్చినవారిని శిష్యులు గద్దింపగా, ఆయన చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నాయొద్దకు రానియ్యండి. పరలోకరాజ్యము ఈలాటి వారిదని చెప్పి వారిని ఆశీర్వదించెను (మత్తయి 19 : 13). మిగిలినవారు ఆటంకపరచినప్పటికీ యేసు పిల్లలతో సమయాన్ని గడిపెను.

స్త్రీలకు సహాయము చేయుటకు యేసు సమయమును హెచ్చించెను. యేసు యూదా స్త్రీలకు సహకరించుట మాత్రమే గాక

సమరయ స్త్రీకి బోధించెను. సమరయులతో యూదులు సాంగత్యము చేయని కాలమున ఆయన ఆమెకు బోధించెను (యోహా 4 : 1-29). పండ్రెండేండ్ల నుండి రక్తస్రావ రోగము కలిగిన స్త్రీ ఉండెను. నేను ఆయన వస్త్రపు చెంగు మాత్రము ముట్టిన బాగుపడుదుననుకొని జన సమూహములో ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రము ముట్టి బాగుపడెను. నీ విశ్వాసము నిన్ను బాగుపరచెనని యేసు చెప్పెను (మార్కు 5:25-34).

యేసు పాపుల కొరకు తన సమయమును వెచ్చించెను. వారితో భోజనము చేయుటకు ఆయన సిగ్గుపడలేదు. శాస్త్రులు పరిసయ్యులు నీ వెందుకు వారితో భోజనము చేయుచున్నావని ప్రశ్నించిరి. వీరి నిమిత్తమే నేను లోకమునకు వచ్చితినని యేసు జవాబిచ్చెను (మార్కు 2 : 16-17). ఆయన ఎవరికైతే అవసరమో వారి వద్దనే ఉండెను.

ధనవంతులు కూడ యేసును వెండించిరి. వారికెంత కలిగి యున్నను ఏదో వారిని యేసునొద్దకు తీసుకొనివచ్చెను. వారిలో సుంకపు గుత్తదారుడైన జక్కయ్య ఒకడు. యేసు ఎవరో యని చూడగోరి ఆయన త్రోవను రానై యుండగా ఆయనను చూచుటకు ఒక మేడిచెట్టు ఎక్కెను (లూకా 19:1-11). ఇది జక్కయ్యయొక్క జీవితమును మార్చుటమేగాక అతడు పేదవారికి మరియు ఎవరివద్ద అన్యాయముగ తీసికొనెనో వారికి మూడురెట్లు యిచ్చుటకు కారణ మయ్యెను. యోసేపు అను ధనవంతుడైన ఆయన శిష్యుడు యేసు దేహమును తనకిమ్మని అడిగి ఆ దేహమును తీసికొని శుభ్రమైన నార బట్టతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో నుంచెను (మత్త 27:50-58). వారికేమైనా యేసు చేయుననివారు ఆయన యొద్దకు రాలేదు గాని యేసునిమిత్తమై వీరు ఇతరులకొరకు పనిచేసిరి.

యేసునొద్దకు అన్ని తరగతుల ప్రజలు వచ్చిరి. వేర్వేరు స్థితి గతులకు చెందిన అనేకులు ఎందుకు ఒకే మానవుని యొద్దకు వచ్చిరి? ఆయన శక్తియే దానికి కారణము. వారిని యేసు స్వస్థపరచెను. వారి మృతులను లేపెను. ఆయనయొద్దకు వచ్చుటకు ఆయన బోధలు మరొక కారణము. వారు ఆయనయొద్దకు వచ్చినపుడు తన సమయ మును వారికొరకు వినియోగించెను వారు ఎవరు? వారి పరిస్థితులేమిటి? ఈ విషయాలు ఆయన కవసరములేదు. వారికొరకు తన సమయమును ఉపయోగించెను. యేసు ఎప్పుడు సమయము లేనంత లేడు ఆయన ఎవరికవుసరమో వారికి సహాయము చేయుటకు సమయమును కలిగి యుండెను. యేసు ఇప్పుడుకూడ అనేక మందిని ఆకర్షించుకొనుచున్నాడు. ఇంతమంది ఏ ఇతర ఉత్సవానికి సమకూర్చబడలేదు.

యేసు భూమిమీద సంచరించునప్పుడు ఆయన ఏమిచేయునో యని కొందరు ఆయనయొద్దకు వచ్చిరి. ఈనాడు ప్రతివారును ప్రభువు దగ్గరకు వచ్చుటకు అనుమతి కలదు. సువార్త పిలుపు విని విధేయు లగుటద్వారా ఆయన దగ్గరకు నేడు ప్రజలు రావాలి.

—బైరన్ బ్రైస్.

—o—

## వ్యక్తిగత దూషణలు

## ( Personal Clamor )

"వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధి కరమైన అనుకూల వచనమే పలుకుడిగాని దుర్భాష యేదైనను మీ నోట రానియ్యకుడి...సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరి నొకరు క్షమించుడి"

ఎఫె 4 : 29-32. క్రీస్తును వెంబడించుచున్నామని చెప్పే కొందరు ఆయన సంకల్పమేదో ఆయన చిత్తమేదో దానియందు లక్ష్యముంచక పోరుగువారి లేక యితరుల జీవితాల యందు లక్ష్యముంచుచున్నారు. వారి దృష్టి చీకటిలో మనుష్యులుచేసిన పాపాలను అన్వేషించు చున్నది. అట్టి సమాచారంకొరకు వారి హృదయం ఆతృత పడు చున్నది. అట్టిది దొరికితే వారి ఆనందానికి అవధులుండవు. వారి దోషాలను మరచిపోయి యితరుల దోషాలను బహిర్గతం చేయాలనే కోరిక వీరు కలిగియుంటారు. యితరుల దోషాలు వెలుగులోకి తేవాలనుకొనే వీరి గురి ఏమి ! బహుశ మేము మంచి వారమని చెప్పుకొనే నిమిత్తమే యితరుల దోషాలను వీరు అన్వేషిస్తుంటారని నా అభిప్రాయం. "ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెర్రితనముగా ఉన్నవి." 1 కొరింథి 2 : 14.

కొండెగాళ్ళ కొండెములు వీరికి రుచిగల భోజ్యాలు. అది వాస్తవమా ! కాదా ! అనే విషయం వీరికి అవసరముండదు. మనుష్యుల మీద బురద జల్లి ఆనందించే మానసిక వ్యాధిగ్రస్థులు.

సత్యం ప్రకటించేటప్పుడు, లేఖనాలు ఆధారంగా చేసికొని అంశాన్ని బోధిస్తుంటే అది కాదని వాక్యాధారం చూపలేక "వీరికి మారుమనస్సు లేదని" చెపుతుంటారు. మారుమనస్సు అంటే వేషధారణకాదు. భక్తునివలె నటించడం మారుమనస్సుకాదు. మారుమనస్సు హృదయాంతరంగము నందలిమార్పు.

ఇక విదేశీ సహాయం గురించి దూషణలు. "క్రీస్తు అందరికి ప్రభువు" అనే లేఖనాన్ని వీరు నమ్మితే విదేశీయులకు కూడ ఆయన ప్రభువే. వారు మనవంటి మానవులు. వారు దానవులు కాదు. వారు తాము కష్టించి పనిచేసిన ధనాన్ని మన దేశాభివృద్ధికి ఖర్చు

చేస్తూ ఉన్నారు. మనమెలాగయితే రక్షింపబడ్డామో అలాగే క్రీస్తునందు రక్షింపబడిన మన సోదరులు. మనదేశంలో ఉన్న సహోదరుడు సహాయం చేస్తున్నప్పుడు అది నీవు ఘనంగా ఎంచితే విదేశంలో ఉన్న సహోదరుడు సహాయం చేస్తే అది తప్పు ఎలా అవుతుంది! క్రైస్తవులకు అందే విదేశీ సహాయం శాంతియుత ప్రయోజనాలకు ఉద్దేశించినది. అది వ్యాధిగ్రస్థునికి స్వస్థత కొరకు, ఆకలి గొన్న వారికి ఆహారము కొరకు, ప్రకృతి భీభత్సాలకు గురియైన వారికొరకు అనాధలకొరకు సువార్తికుని పోషణకొరకు సువార్త ప్రకటనకొరకు ఉద్దేశింపబడినట్టిది. "పనివాడు తన జీతమునకు పాత్రుడు" I తిమో 5 : 18 విదేశీ సహాయాన్ని "కూలి" అని చెప్పే వీరు. విదేశీయులు స్థాపించి కట్టించిన కట్టడాల్లో తమ తర్ఫీదును పొంది వచ్చారనే విషయం వీరికి అర్థంకాదు. యేసుక్రీస్తు మన స్వదేశ పౌరుడా! కాదు. అయితే ఒక విదేశీయుడు రక్షకుడా ! యిక్కడ దేశం విషయం వీరికి అక్కరలేదు. ఎక్కడ జీవిస్తున్నా సహోదరు లందరూ ఒక్కటే అనే నిర్ణయానికి వీరు రావాలి.

పిట్టకథలు, వ్యక్తిగత దూషణలు ఎట్టి ఆత్మసంబంధమైన ప్రయోజనాన్ని యివ్వలేవు. "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను" I పేతురు 4 : 11.

— E. K. V. ప్రసాదరావు, చెయ్యేరు.

# సమృద్ధియైన జీవితం
## ( Abundant Life )

అనేక సమస్యలతో సతమతమవుచున్న లోకంలో మనం జీవించుచున్నాము. మానవుడు వివిధ రంగాలలో ఆశ్చర్యకరమైన విజయాన్ని సాధించాడు. అయితే ఈ విజయాలతోబాటు అతనిలోని మానసిక అసంతృప్తి ఆందోళన మరింత ఎక్కువయ్యింది. వినోదము కొరకు అతడెన్నెన్నో ప్రయత్నాలు చేయుచున్నను అసలైన ఆనందాన్ని, సమృద్ధియైన జీవితాన్ని పొందలేక పోవుచున్నాడు.

అయితే యేసు ప్రభువు ఇట్లనుచున్నాడు : "దొంగ దొంగ తనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చునుగాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 10 : 10). మానవుడు వెదకుచున్న అసలైన ఆనందాన్ని సమృద్ధియైన జీవితాన్ని దేవుని కుమారుడైన యేసు క్రీస్తు ఇక్కడ వాగ్దానం చేసాడు. "మీ యందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను" అని ఆయన మరల చెప్పాడు (యోహా 15 : 11). అపొ. కా. 2 : 28లో, "నాకు జీవ మార్గములు తెలిపితివి, నీ దర్శనమును గ్రహించి నన్ను ఉల్లాసముతో నింపెదవు" అని చెప్పబడినది. వీటన్నిటి కంటె నిరీక్షణతో నింపబడిన మాట మన రక్షకుడు ఈ లోకంలో ఉద్భవించినప్పుడు దేవుని దూత చెప్పాడు : "భయపడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2 : 10,

ఇంకో మాటలో యేసు ప్రభువు ఆరంభించిన జీవితం ఆనందమయం, సంతోషదాయకం, ఆసక్తి జనకం. అయితే అట్టి జీవితం సాధ్యమా ? దానిని క్రీస్తులో వెదికితే అది సాధ్యమే. "అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వల మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును" (ఫిలిప్పీ 4:7). క్రీస్తు నందుండుటవలన సమస్త విధములైన నిరాశ, నిస్పృహ, ఆందోళన మొదలైన వాటికి నివృత్తి కలుగును. సమృద్ధియైన జీవితం లభ్యమగును.

---

Regd. No.H /KD—45/KD.H.O.

*From*
**SATYAWAKKU**
P.O. Box 80
KAKINADA 533 001

**No.**

**To**

..............................................
..............................................
..............................................
..............................................